## కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం.. భారీగా ఆస్తి నష్టం

హైదరాబాద్: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం తెల్లవారుజామున కాపర్ రీసైక్లింగ్ యూనిట్‌లో అగ్ని ప్రమాదం సంభవించగా.. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజిన్లు, 10 వాటర్ ట్యాంకులతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రూ.కోటి విలువైన కాపర్ తుక్కు దహనమైంది. అంతేకాక.. ఈ ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న 'డాకన్ సీ' అనే కంపెనీలో రూ.కోటి విలువైన ముడి సరుకు, యంత్ర సామాగ్రి దెబ్బతిన్నాయి.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి
అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 11-04-2025 సంపుటి : 06 సంచిక : 332 పేజీలు : 8 వెల : రూ 1-00


## ఏపీలో ఢిల్లీకి మించిన లిక్కర్ స్కామ్..

అనంతపురం: ఆంధ్ర ప్రదేశ్ లో ఢిల్లీ కి మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని... ఈ కేసులో బాధ్యులు ఎవరూ తప్పించుకోలేరని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ (గామి) పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మంచి మద్యం పాలసీ అమలు చేస్తున్నామన్నారు.



గత వైసీపీ (౨అఖ) పాలనలో లక్ష కోట్లు నాన్ డిజిటల్ పేమెంట్స్ జరిగాయని... ఇప్పుడు 52 శాతం డిజిటల్ పేమెంట్స్ ఉన్నాయని, ఏపీ బార్డర్స్‌లో మద్యం విక్రయాలు బాగా పెరిగాయన్నారు. దీని వలన రాష్ట్రానికి ఆదాయం భారీగా పెరిగిందని మంత్రి తెలిపారు.బెల్టు షాపుల మీద ఉక్కు పాదం మోపుతున్నామని, బెల్టు షాపు అనుబంధంగా ఉన్న షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, హత్యలు, అక్రమ కేసులతో రెచ్చిపోయారని, 44 రోజుల పాటు తాను కూడా రాజమండ్రి జైల్లో ఉన్నానని చెప్పారు. జగన్ పాపిరెడ్డిపల్లిలో పోలీసుల్ని బట్టలూడదీస్తానంటూ వ్యాఖ్యలు చేశారని, టీడీపీ నేతల్ని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని అన్నారు. జగన్ పోలీసుల ప్రతిష్టను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, వాళ్లు అధికారంలోకి వస్తే తలలు తీస్తామని ఓ మాజీ మంత్రి (కారుమూరి నాగేశ్వరరావు) అంటున్నారని, ఖచ్చితంగా వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.గత ఐదేళ్ల కాలంలో జగన్ జమానాలో సాగిన లిక్కర్ మాఫియా కేసులో ఎవరినీ వదలి పట్టేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మద్యంలో జరిగిన అవినీతి అక్రమాలను ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ.లక్ష కోట్లు లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్.. మద్యం వ్యాపారాన్ని చేతుల్లోకి తీసుకున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆరు రాష్ట్రాల్లో మద్యం పాలసీని అధ్యయనం చేసి, నూతన విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. మద్యం నాణ్యతపై 13 రకాల పరీక్షలను 5 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఒంటిమిట్ట రాముడి కళ్యాణానికి అంతా సిద్ధం





కడప, ఏప్రిల్ 10, కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులకోసం లడ్డూలు సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఏప్రిల్ 6న ప్రారంభమైన శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. రామచంద్రుడి కల్యాణాన్ని చూసి తరించేందుకు భారీగా భక్తులు తరలివస్తారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ. ఈ మేరకు తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో ఏప్రిల్ 09 బుధవారం రోజు శ్రీవారి సేవకుల సాయంతో లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలేశుడి సేవకులు 70 వేల లడ్డూలు ప్యాకింగ్ చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం కోదండరాముడు నవనీత కృష్ణాలంకారంలో ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7:30కు మొదలైన స్వామివారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్త జన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో మధ్య భక్తుల కీర్తనలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తులు కోదండరాముడి కృపకు పాత్రులయ్యారు. కృష్ణుడి అలంకారంలో ఉన్నందున రామచంద్రుడు వెన్న కుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఏటా నవమి రోజు మధ్యాహ్నం నిర్వహించే కల్యాణం తాను చూడలేకపోతున్నానని బాధపడిన చంద్రుడికి శ్రీరాముడు మాటిచ్చాడని.. అందుకే ఒంటిమిట్టలో పున్నమి కాంతుల్లో కల్యాణం జరుగుతుందని కథనం.చంద్రవంశానికి చెందిన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా రాత్రిపేట కల్యాణం జరిపించే ఆచారాన్ని అనుసరిస్తున్నారని మరో కథనం. కారణాలు ఏమైనా కానీ ఇతర వైష్ణవ ఆలయాలకు భిన్నంగా ఒంటిమిట్టలో సీతారముల కల్యాణ వేడుక పున్నమి కాంతుల్లో జరగడం ప్రత్యేకం. సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లే దారిలో జాంబవంతుడు ఎదురయ్యాడు. అప్పటికి ఇంకా హనుమంతుడిని కలవలేదు రాముడు. మార్గ మధ్యలో ఓ కొండపై ఆశ్రమం నిర్మించి రామతారక మంత్రాన్ని జపిస్తూ తపస్సు ఆచరిస్తూ కనిపించాడు జాంబవంతుడు. ఆ ఎదురుగా ఉన్న మరో గుట్టపై నుంచి కనిపించి వరాలు ప్రసాదించాడు శ్రీరాముడు. అప్పుడు రామభక్తితో సీతారామలక్ష్మణ మూర్తులను ఒకే శిలపై మలిచి ఇక్కడ ప్రతిష్ఠించాడు జాంబవంతుడు. ఎందుకే ఈ ప్రాంతాన్ని ఏకశిలా నగరం అని కూడా పిలుస్తారు. అందుకే ప్రతి రామాలయంలో ఉండే ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. ఈ క్షేత్రంలోనే పోతన భాగవతాన్ని అనువదించాడని చెబుతారు.ఇంకో కథనం ప్రకారం ఒంటిమిట్ట 1340లో అరణ్య ప్రాంతంగా ఉండేది. అక్కడ కేవలం మృకుండ మహర్షి ఆశ్రమం మాత్రమే ఉండేది. అక్కడికి వచ్చిన రాజా కంపరాయులుకు బోయ నాయకులైన ఒంటడు?మిట్టడు ఇద్దరూ అక్కడున్న రామతీర్థంలో నీటిని ఇచ్చి దాహం తీర్చారు. ఆ తర్వాత ఉపచారాలు చేశారు. అప్పటికే శిథిలమైన ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలా వారి కోరిక మేరకు రాజా కంపరాయలు ఆలయ అభివృద్ధితో పాటూ చెరువు నిర్మాణం కూడా తలపెట్టారు. ఆ బాధ్యతను ఒంటడు, మిట్టడుకి అప్పగించారు. వారిద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఒంటిమిట్ట అనే పేరొచ్చిందని కూడా చెబుతారు.

## మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

**మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన**

**జగన్ 2. పాలన కోసం ప్రజలు ఎదురుచూపు**

**చంద్రబాబు హామీలు విస్మరించి అబద్దాలతో కాలక్షేపం**

**పాత బీహార్‌లో ఏపి తయారయ్యింది..**

**రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది**

**కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్**

అమరావతి,ఏప్రిల్10 ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబు కూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది.



## హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన..

హైదరాబాద్, ఏప్రిల్ 10: హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరో గంటలో నగర వ్యాప్తంగా భారీగా వర్షం పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాత్రి వరకు కూడా వర్షం కురిసే అవకాశం ఉంది. భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీని హైదరాబాద్ వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. రాగల గంటలో ఈదుగుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.మరో రెండు, మూడు రోజులుపశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల రెండు, మూడు రోజుల పాటు వాతావరణం ఇదే విధంగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలుతో కూడిన వర్షం కురుస్తోంది. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలో పరిధిలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదరుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైంది. డీఆర్ఎఫ్ బృందాలతో పాటు మాన్‌సూన్ బృందాలను కూడా సిద్ధం చేసి పెట్టారు. వర్షాలకు నీరు నిలిచిపోకుండా ఉండేందుకు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.అయితే మరో గంటలో వర్షం పడనుండటంతో అప్పుడే ఆఫీసుల నుంచి ప్రజలు ఇళ్లకు బయలుదేరనున్న నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాన్‌సూన్ టీంను సిద్ధం చేశారు. అకాల వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప అనవసరంగా ఎవరూ బయటకు రావొద్దంటూ బల్దియా అధికారులు చెబుతున్నారు.

## సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 10-ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి సహకార అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సహకార సమన్వయ అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సహకార అధి కారి వెంకటసుబ్బయ్య. నాబార్డ్ డి డిఎ సుబ్బారెడ్డి . జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా, మత్స్యశాఖ అధికారి రాఘవరెడ్డి, పశుసంవర్ధక అధికారి గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు గాను 51 సంఘాలలో కంప్యూటీకరణ పూర్తి అయిందని రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు సహకార అధికారులు, కో-ఆపరేటివ్ బ్యాంక్ అధికారులు సహకరించాలని ఆదేశించారు. మిగిలిన ఐదు పరపతి సంఘాలు వారం రోజులలో కంప్యూటీకరణ పూర్తి చేసి స్వాధీనం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు.

## భారత్‌కు 26/11 పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణా

న్యూఢిల్లీ: 17 ఏళ్ల క్రితం అనగా 2008, నవంబర్‌లో జరిగిన ముంబై ఉగ్ర దాడి నిందితుడు తహవూర్ రాణా(64)ను మొత్తానికి భారత్‌కు అప్పగించారు. ప్రత్యేక విమానంలో అతడిని అమెరికా నుంచి ఇండియాకు తరలించారు. 26/11 ముంబై ఉగ్ర దాడి నిందితుడైన తహవీర్ రాణా ఇంతకాలం ఇండియాకు చిక్కకుండా శతవిధాల ప్రయత్నించాడు. మొత్తానికి అతని ఆటలు సాగలేదు. తహవూర్ రాణాకు అమెరికాలో ఉండేందుకు ఉన్న చట్టపరమైన అవకాశాలు అన్ని ముగియడంతో.. అతడిని ఇండియాకు అప్పగించేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. దీంతో కరుడుగట్టిన ఉగ్రవాది ఎట్టకేలకు ఇండియాకు చిక్కాడు.తనను ఇండియాకు అప్పగించవద్దంటూ తహవూర్ రాణా అమెరికా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారించిన అగ్రరాజ్యం అత్యున్నత న్యాయస్థానం.. తహవూర్ రాణా పిటీషన్‌ని కొట్టివేసింది. తహవూర్ రాణా అభ్యర్థనను కొట్టి వేస్తున్నట్లు అమెరికా సుప్రీం కోర్టు సోమవారం నాడు వెల్లడించింది. గతంలో ఓ సారి అనగా మార్చిలో కూడా తహవూర్ ఇదే విషమై అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అప్పుడు కూడా న్యాయస్థానం దీన్ని తోసి పుచ్చింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో రాణా అప్పగింతకు లైన్ క్లియర్ అయ్యింది.తహవూర్ రాణా రాక నేపథ్యంలో అధికారులు.. ఢిల్లీ, ముంబైలోని రెండు జైళ్లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అతడు కొన్ని వారాల పాటు.. ఎన్ఐఏ కస్టడీలో ఉండనున్నాడు. కొన్ని రోజుల పాటు ఎన్ఐఏ అధికారులు తహవూర్ రాణాని విచారించనున్నారు. కాగా, రాణా అరెస్ట్ గురించి 2020లోనే ఇండియా..



అమెరికాను అభ్యర్థించింది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరిలో రాణా అప్పగింతపై ట్రంప్ కీలక ప్రకటన చేశారు. అతడిని భారత్‌కు అప్పగిస్తామని.. అక్కడే అతడికి శిక్ష విధిస్తారని వెల్లడించాడు. అలానే మరికొందరు నిందితులను కూడా భారత్‌కు అప్పగిస్తామని ట్రంప్ హామీ ఇచ్చాడు. ఆ మేరకు తాజాగా రాణాను ఇండియాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.తహవూర్ రాణా విషయానికి వస్తే.. అతడు పాకిస్తాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. లష్కరే ఈ తోయిబాలో చురుగ్గా ఉండేవాడు. ప్రస్తుతం అతడు లాస్ ఏంజిల్స్‌లోని జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అమెరికా సుప్రీం కోర్టు తీర్పుతో తహవూర్ రాణాని ఇండియాకు తరలించేందుకు మార్గం సుగమం అయ్యింది. ఈ క్రమంలో భారత అధికారులు బృందం అమెరికా వెళ్లి.. అవసరమైన పత్రాలు సమర్పించింది. చట్టపరైన ప్రక్రియ ముగియడంతో.. అమెరికా.. తహవూర్‌ని ఇండియాకు అప్పగించినట్లు సమాచారం.

# సంపాదకీయం

**శుక్రవారం 11-04-2025**

## భారత్-అమెరికా కొత్త ఫార్ములా

టారిఫ్స్.. ప్రపంచ వ్యాప్తంగా కల్లోలం సృష్టిస్తున్న వన్ అండ్ ఓన్లీ వర్డ్ ఇది. ట్రంప్ యాక్షన్‌కు చైనా వంటి దేశాలు ప్రతీకారానికి దిగడం ప్రపంచాన్ని కలవరపెడుతోంది. ఈ వాణిజ్య యుద్ధం.. ఎక్కడ ఆర్థిక మాంద్యంగా మారుతుందో అన్న ఆందోళనలే చాలా దేశాల్లో కనిపిస్తున్నాయి. మరి డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్‌పై భారత్ రియాక్షన్ ఏంటి?.. చైనా చేసినట్టు ప్రతీకార పన్నులకు దిగుతుందా? లేక ట్రంప్‌కు తలవంచి సర్దుకుపోతుందా? అంటే ఈ రెండూ కాదు.. అంతకుమించిన ఫార్ములాను తెరపైకి తెచ్చింది. ఆ ఫార్ములా కనుక వర్క్‌ఔట్ అయితే ట్రంప్ టారిఫ్స్ ప్రభావం మన దేశంపై ఉండకపోగా.. వాణిజ్యంలో సరికొత్త లక్ష్యాలను చేరుకోవడం ఈజీ అవుతుంది. పైగా ఆ ఫార్ములాను జైశంకర్ హ్యాండిల్ చేస్తున్నారు. కాబట్టి ఫెయిల్ అయ్యే ఛాన్స్ కూడా ఉండకపోవచ్చు. ఇంతకూ, ట్రంప్ టారిఫ్స్ టెర్రర్ పుట్టిస్తున్న వేళ.. భారత్-అమెరికా అమలు చేయబోతున్న ఫార్ములా ఏంటి 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దండెత్తింది. అప్పుడు ప్రపంచం రెండుగా చీలింది. ఉక్రెయిన్, రష్యాలో ఎవరు ఎవరివైపు అనే ప్రశ్న తలెత్తింది. కొన్నిదేశాలు ఉక్రెయిన్ వైపు నిలిస్తే.. మరి కొన్ని దేశాలు రష్యా వైపు నిలబడ్డాయి. భారత్ మాత్రం ఎవరివైపూ నిలబడలేదు. తన సిద్ధాంతం శాంతి మాత్రమే అని తేల్చి చెప్పింది. కీవ్‌వైపు నిలవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెచ్చినా డోంట్ కేర్ అంటూ..అదే మాటపై నిలబడింది. మొదట్లో భారత్ ధైర్యం ఏంటో ప్రపంచ దేశాలకు అర్థం కాలేదు. ఆ తర్వాత మాత్రం భారత్ నిర్ణయమే భేష్ అని ప్రపంచమే అంగీకరించింది. తొందర పడి ఏదో ఒక నిర్ణయం తీసు కుని, గుడ్డిగా ఎవరో ఒకరి పక్షాన నిలవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ప్రపంచానికి అర్థమైంది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్స్ విషయంలో కూడా భారత్ అంతే కూల్‌గా వ్యవహరిస్తోంది. 26శాతం టారిఫ్స్ ప్రకటించగానే తొందరపడి ప్రతీకార పన్నులు ప్రకటించలేదు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిం చింది. ఇప్పుడు ఆ మార్గాలే భారత్‌ను బెటర్ పొజిషన్‌లో నిలబెట్టబోతున్నాయి.ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ చేస్తున్న భిన్నమైన ఆలోచనలకు సాక్ష్యమే ఈ ట్వీట్. అగ్రరాజ్యంపై పరస్పర సుంకాలకు బదులుగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై మోడీ సర్కార్ దృష్టిసారించింది. దీనిపై ఇరుదేశాల విదేశాంగ మంత్రులు జైశంకర్, మార్కో రూబియో ఫోన్‌లో కీలక చర్చలు జరిపారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి త్వరగా ఆమోదం తెలపాలని ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చాయి. ఈ విషయాన్నే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సోషల్ మీడియాలో వెల్లడించారు. "అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో ఫోన్‌లో మాట్లాడా. ఇండో-పసిఫిక్, భారత ఉపఖండం, యూరప్, మధ్య ఆసియా, పశ్చిమాసియా, కరేబి యన్‌లో నెలకొన్న పరిస్థితులపై చర్చలు సాగించాం. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా చేసుకోవాల్సిన ఆవశ్యకతపై ఏకాభిప్రాయానికి వచ్చాం. దీనిపై మరిన్ని సంప్రదింపులు కొనసాగించేందుకు ఎదురుచూస్తున్నాం అని జైశంకర్ రాసుకొచ్చారు.అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పూర్తయితే ట్రంప్ టారిఫ్స్.. మనకు వరంగా మారే అవకాశాలే అధికంగా ఉంటాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అంటే.. రెండు దేశాలు పరస్పర అంగీకారంతో దిగుమతులు, ఎగుమతులపై సుంకాలను తగ్గించే డీల్. దీని వల్ల వాణిజ్యానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. వివరంగా చెప్పాలంటే.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే, రెండువైపులా చాలా ఉత్పత్తులపై సుంకాలు తగ్గిపోతాయి, లేదంటే రద్దు అవుతాయి. కొన్ని ప్రత్యేక ఉత్పత్తులపై మాత్రమే సుంకాలు కొనసాగొచ్చు. దీని వల్ల భారత్, అమెరికా టారిఫ్ వార్ సమస్య పరిష్కారమవుతుంది. ఇకపై అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులు చౌకగా లభిస్తాయి. అదే విధంగా, భారత్ నుంచి అగ్రరాజ్యానికి ఎగుమతి చేసే ఉత్పత్తులు, సేవలు కూడా మరింత పోటీ ధరలతో అందుబాటులోకి వస్తాయి. దీని వలన భారతీయ తయారీ రంగం, సేవా రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశముంది. ఇప్పటికే మన దేశం.. ఆస్ట్రేలియా, మారిషస్, యూఏఈ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇక బ్రిటన్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఇజ్రాయెల్‌తో కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ దేశాల సంగతెలా ఉన్నా.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫైనల్ అయితే.. అది భారత్‌కు గేమ్ ఛేంజింగ్ మూమెంట్ అవుతుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. అందుకు చాలా బలమైన కారణాలున్నాయి.చైనా, యూరోపియన్ యూనియన్‌పై అమెరికా ఆర్థిక యుద్ధం చేస్తే, ఆ పరిణామం భారత్‌కు వరంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ ట్రేడ్ వార్ బడా సంస్థలు భారత్‌కు వచ్చేలా చేస్తుంది. చైనా ఆల్రెడీ.. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య యుద్ధంలో ఉంది. అటు యూరోపియన్ యూనియన్ కూడా చైనాకు ప్రత్యామ్నాయం కోసం భారత్‌తోనే సంప్రదింపులు చేస్తోంది. ఈ పరిణామాలు మన దేశ వాణిజ్యానికి కలిసొచ్చే అంశాలే. చైనాను మరిన్ని కష్టాల్లోకి నెట్టేయబోతోంది కూడా ఈ పరిణామాలే. ఓవరాల్‌గా ఒక్కటి మాత్రం నిజం.. సంక్షోభాలు ఎదురైనప్పుడు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు పాజిటివ్‌గా వస్తాయని భారత్ మరోసారి ప్రపంచానికి చాటబోతోంది.

# తెలంగాణలో 604 కొత్త బ్రాండ్లు...

హైదరాబాద్, ఏప్రిల్ 10, దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు, సేవించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజలతో ఎక్కువ మద్యం తాగించాలని చూస్తోంది. ఈమేరకు కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే కొత్త బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ మద్యం మార్కెట్‌లో కొత్త బ్రాండ్ల ఆగమనానికి మార్గం సుగమమవుతోంది. అబ్కారీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, వీటిలో ఇండియన్, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ల అమ్మకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. అదే సమయంలో, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా రాజుకుంది, రెండు వర్గాలూ ఆదాయం, నిబంధనలపై ఆరోపణలు-ప్రత్యారోపణలతో వాతావరణాన్ని వేడెక్కించాయి. ఈ కథనం ఈ అంశాలను వివరంగా చర్చిస్తుంది.తెలంగాణ అబ్కారీ శాఖ ప్రకారం, మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, 273 విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఈ దరఖాస్తుల్లో 47 కొత్త కంపెనీల నుంచి 386 బ్రాండ్లు, 45 పాత కంపెనీల నుంచి 218 బ్రాండ్లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల అమ్మకాల కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ దరఖాస్తులను ఆహ్వానించింది, దీనివల్ల మద్యం మార్కెట్‌లో వైవిధ్యం, పోటీ పెరిగే అవకాశం ఉంది. ఈ కొత్త బ్రాండ్లు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో మద్యం వినియోగం గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా సుమారు రూ.30,000 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ అంచనా. కొత్త బ్రాండ్ల ఆగమనంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, కొత్త బ్రాండ్ల పరిచయం వల్ల స్థానిక బ్రాండ్లపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. విదేశీ బ్రాండ్ల రాకతో ప్రీమియం మద్యం వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది, ఇది రాష్ట్రంలోని హై-ఎండ్ బార్లు, రెస్టారెంట్లకు లాభదాయకంగా మారవచ్చు.బ్రాండ్ల దరఖాస్తులతో పాటు, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా తెరపైకి వచ్చింది. తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోసియేషన్, బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో మద్యం ఆదాయంలో 85% వైన్ షాపుల ద్వారా, కేవలం 15% బార్ల ద్వారా సమకూరుతుందని వైన్స్ డీలర్స్ ఆరోపించారు. అయినప్పటికీ, బార్లకు రాత్రి 12 గంటల వరకు వ్యాపార అనుమతి ఉండగా, వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూసివేయాలని నిబంధన ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు వైన్ షాపులపై ఆంక్షలుగా పనిచేస్తున్నాయని, బార్లకు మాత్రం అనవసరమైన వెసులుబాటు కల్పిస్తున్నాయని వారు ఆరోపించారు.బార్స్ అసోసియేషన్, మరోవైపు, వైన్ షాపులు తమ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని, రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలను నియంత్రించాలని వాదిస్తోంది. ఈ వివాదం రాష్ట్రంలో అబ్కారీ నిబంధనలపై కొత్త చర్చకు దారితీసింది, ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను ఎలా సాధిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కొత్త బ్రాండ్ల దరఖాస్తులతో అబ్కారీ శాఖ ముందు కొన్ని సవాళ్లు ఉన్నాయి. మొదట, ఈ బ్రాండ్ల నాణ్యత, ధరల నియంత్రణను పర్యవేక్షించడం. రెండవది, నకిలీ మద్యం, అక్రమ అమ్మకాలను నియంత్రించడం. గతంలో తెలంగాణలో నకిలీ మద్యం సరఫరా కేసులు నమోదైన నేపథ్యంలో, కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. అందుకే, అబ్కారీ శాఖ కఠినమైన తనిఖీలు, నిబంధనల అమలుపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో, వైన్ షాపులు, బార్ల మధ్య వివాదాన్ని పరిష్కరించి, నిబంధనలను సమానంగా అమలు చేయడం కూడా అధికారులకు సవాలు గా మారిందితెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తోంది. అబ్కారీ శాఖ ద్వారా సేకరించిన రాబడి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతోంది. అయితే, మద్యం వినియోగం పెరగడం వల్ల సామాజిక సమస్యలు?మద్యపాన అలవాటు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ ఉన్నాయి. కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్యలు మరింత తీవ్రమవు తాయా అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడంతో పాటు, మద్యం వినియోగం వల్ల కలిగే సామాజిక సమస్యలను తగ్గించేందుకు సమగ్ర విధానం రూపొందించాల్సి ఉంది.

## అక్రమ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ ఏప్రిల్ 10, )బోర్డు నిబంధనలను ఉల్లంఘిస్తున్న అక్రమ ఇంటర్మీడియట్ కాలేజీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని..తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషన్ కు బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్,విద్యార్థి నాయకులు పిర్యాదు చేసారు. ఇంటర్మీడియట్ కళాశాలలు బోర్డు నుండి సరైన అనుమతి లేకుండా అనేక కళాశాలలు పనిచేస్తున్నాయి. ఈ సంస్థలు బోర్డు నిర్దేశించిన ప్రాథమిక నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా ఎలాంటి నియంత్రణ లేకుండా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. వేసవి సెలవులకు సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డు నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ,కాలేజీలో చాలా మంది వేసవిలో అనధికార తరగతులను కొనసాగిస్తూనే ఉన్నారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి విద్యార్థులపై అనవసరమైన విద్యా మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. విద్యార్థులను,తల్లిదండ్రులను దోపిడీ చేయడమే కాకుండా మన రాష్ట్రంలో విద్యావ్యవస్థ సమగ్రతను దెబ్బతీస్తున్నాయి. అఫిలియేషన్, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అన్ని కళాశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. పారదర్శక విద్యా వ్యవస్థను నిర్ధారించడంలో బోర్డు తన బాధ్యతను నిలబెట్టుకోవాలని కోరారు.

## బాధితురాలే ఆ సమస్యకారణం.. రేప్ నిందితుడికి బెయిల్ ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు

న్యూఢిల్లీ: అలహాబాద్ హైకోర్టు ఓ రేప్ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరీ చేసింది. అత్యాచారానికి గురైన మహిళే.. ఆ సమస్యకు కారణమైందని కోర్టు అభిప్రాయపడింది. ఆమె సమస్యకు ఆమే బాధ్యురాలు అని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ ఆ కేసులో తీర్పును వెలువరించారు.2024 సెప్టెంబర్‌లో ఢిల్లీలోని హౌజ్ ఖాస్ బార్‌లో ఓ మహిళకు ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. అయితే ఆ వ్యక్తే తనను రేప్‌కు గురి చేసినట్లు ఆ మహిళ ఫిర్యాదు చేసింది. డిసెంబర్ 2024లో నిందితుడిని అరెస్టు చేశారు. ఆ కేసులో ఇవాళ అలహాబాద్ హైకోర్టు తీర్పుఇచ్చింది.ఒకవేళ బాధితురాలు చెప్పిన విషయాలన్నీ నిజమే అయినా.. ఆ సమస్యకు కారణం ఆమే అని కోర్టు చెప్పింది. ఆమె సమస్యను ఆమే ఆహ్వానించిందని న్యాయమూర్తి తెలిపారు. బాధితురాలి హైమెన్ పొరకు డ్యామేజ్ అయినా.. అది లైంగిక దాడి వల్లే జరిగినట్లు డాక్టర్లు ధ్రువీకరించలేకపోయారు. ఆ మెడికల్ రిపోర్టును కోర్టు పరిగణలోకి తీసుకున్నది.ముగ్గురు మహిళా మిత్రులతో కలిసి బార్‌కు వెళ్లిన యూనివర్సిటీ విద్యార్థిని అక్కడ ఫుల్‌గా తాగింది. మత్తులో ఉన్న ఆమెకు ఓ వ్యక్తి ఆ పబ్‌లో పరిచయం అయ్యాడు. ఆ వ్యక్తే ఈ కేసులో నిందితుడు. తెల్లవారుజామున 3 గంటల వరకు బార్‌లో ఉన్న ఆ వ్యక్తి.. ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. రెస్ట్ తీసుకునేందుకు అతని ఇంటికి వెళ్లినట్లు ఆ మహిళ తన ఫిర్యాదులో తెలిపింది. అయితే ఆ వ్యక్తి తనను అసభ్యకరంగా టచ్ చేశాడని, తన ఇంటికి బదులుగా బంధువుల ఇంటికి తీసుకెళ్లి రేప్ చేసినట్లు ఆమె ఆరోపించింది. నోయిడా పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి నిందితుడిని అరెస్టు చేశారు.బెయిల్ పిటీషన్‌లో నిందితుడు ఆ రోజు జరిగిన సంఘటనలను వివరించారు. ఫుల్‌గా తాగిన ఆ మహిళకు సపోర్ట్ అవసరమైన నేపథ్యంలో ఆమెను ఇంటికి తీసుకెళ్లినట్లు అతను చెప్పాడు. బంధువుల ఇంటికి ఆమెను తీసుకెళ్లినట్లు చేసిన ఆరోపణలను అతను కొట్టివేశాడు. తానేమీ రేప్‌కు పాల్పడలేదని, కానీ ఇరువురం ఇష్టపూర్వకంగా శృంగారంలో పాల్గొన్నట్లు చెప్పాడు.కోర్టు ఈ కేసులో తీర్పునిస్తూ..బాధితురాలు ఓ పీజీ విద్యార్థి అని, ఆమె చర్యలపై ఆమెకు అవగాహన ఉంటుందని తెలిపింది. కేసు పూర్వోపరాలు, పరిస్థితులు, సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుని తీర్పును ఇస్తున్నట్లు జస్టిస్ పేర్కొన్నారు. పిటీషనర్ బెయిల్‌కు అర్హుడని, అందుకే అతని బెయిల్ పిటీషన్‌ను ఆమోదిస్తున్నట్లు జస్టిస్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.



## పేదోడి కష్టార్జితాన్ని పెద్దోడికి దోచిపెట్టడమే ధ్యేయంగా పరిపాలన : చంద్ర నరేంద్రకుమార్


జూలూరుపాడు, ఏప్రిల్ 10 : నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి పేదోడి కష్టార్జితాన్ని తన మిత్రులైన అదానీ, అంబానీ, ఇతర కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టటమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నట్లు సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ తెలిపారు. పెంచిన గ్యాస్ ధరలను



వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన నాటినుంచి ధరలు అమాంతం పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు గ్యాస్ ధరలు 225 శాతం పెంచి మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నాడని విమర్శించారు.సామాన్య ప్రజానీకం నడ్డి విరిచే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, గ్యాస్‌పై ఒకేసారి రూ.50 పెంచి సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తుందని దుయ్యబట్టారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, నాయకులు యల్లంకి మధు, వలమల్ల సామేలు, ఎస్కే చాంద్ పాషా, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేశ్, షేక్ బుడెన్ పాషా, శివ, గార్లపాటి రమణయ్య, చీమకుర్తి సంతోశ్, నరేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి.. మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్‌లో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.పీపీపీ విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని జూపల్లి కృష్ణారావు తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద



ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు.జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు .

## ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న

### రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

### రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము..

జమ్మికుంటగురువారం రోజున ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించిన అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. మాట్లాడుతూ శ్రీరాములపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల వీచడం వలన సుమారు 150 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు

# పాపం.. గంగరాజు...

## ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

అనంతపురం, ఏప్రిల్ 10, శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

విజయవాడ, ఏప్రిల్ 10, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలెప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# రాష్ట్రంలో పకడ్బందీగా భూసర్వే

అమరావతి,జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా భూయజమానులకు, సర్వే శాఖ ఉద్యోగులకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రీ సర్వే ప్రతిష్టాత్మకంగా సాగుతోంది. ఈ సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు నా అభినందనలు. రైతుల, భూ యజమానుల హక్కులను రక్షించేవిధంగా పొలం గట్ల పైన తిరుగుతూ సర్వే ఉద్యోగులు కష్టపడుతున్నారు. గత ప్రభుత్వం రీ సర్వేను భ్రష్టు పట్టించింది. తప్పుల తడకగా నిర్వహించింది. మా ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తోంది. రీ సర్వేను ఎంతో పకడ్బందీగా చేస్తున్నాం. అందులో సర్వే శాఖ ఉద్యోగులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

# రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ

## రెండు పార్టీల్లోనూ ప్రచారం

తిరుపతి, ఏప్రిల్ 10, ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో



రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

విజయవాడ, ఏప్రిల్ 10, ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోంది. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుంది. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోంది. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కల్పిస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదలిక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి- హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోం శాఖను ఆదేశించింది. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోంది. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోంది.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం. ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్‌కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.1,332 కోట్లతో తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పింది. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్‌గా మారిపోయింది. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బందికరంగా మారింది. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి

నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు-రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే లైన్‌ను డబుల్ ట్రాక్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డబ్లింగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు. ఏడాదికి 4 మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుంది. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే పలు ప్రాంతీయ అభివృద్ధి పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజన్ పాలన విజయాన్ని ప్రతిబింబిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

# సత్యవేడు పంచాయితీ తీరేదెన్నడూ...

తిరుపతి, ఏప్రిల్ 10, చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడంలేదు. గతంలో వీడియోలతో అడ్డంగా బుక్ అయిన టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ అధిష్టానం బహిష్కరణ వేటు వేయడంతో?అక్కడ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందట. అయితే ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఇవాళో..రేపో తనపై విధించిన బహిష్కరణ వేటును ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.అందుకే పార్టీ కార్యక్రమాల్లో తనకు తానుగా పాల్గొంటున్నారన్న చర్చ జరుగుతోంది. కానీ పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం కొనసాగుతోందట. ఎమ్మెల్యే ఆదిమూలం నాయకత్వంలో పనిచేయాలో, వద్దో ఎటూ తేల్చుకోలేక పార్టీ కేడర్ సతమతమవుతోందన్న టాక్ విన్పిస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పంచాయితీ ఏంటో మీరే చూడండి.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. పదేళ్ల తర్వాత మొన్నటి ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో వీడియోలో కనిపించి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో నియోజకవర్గంలో వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన టిడిపి అధిష్టానం..ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.సత్యవేడు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయనకు వైసిపి అధిష్టానం సత్యవేడు అసెంబ్లీ టికెట్ కాకుండా తిరుపతి ఎంపీ స్థానం కేటాయించడంతో ఆయన అలక బూనారు. తిరుపతి ఎంపీగా పోటీ చేయడం ఇష్టంలేక ఏకంగా పార్టీనే వదిలి టిడిపిలో చేరారు. టిడిపి నుంచి సత్యవేడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ వ్యవహారం తర్వాత సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. త్వరలోనే కొత్త ఇంచార్జిని నియమిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించినా?ఇప్పటివరకు అది కార్యరూపం రూపం దాల్చలేదు. దీంతో ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక సత్యవేడు తెలుగు తమ్ముళ్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.ఇదిలా ఉండే, పార్టీ వేటు తర్వాత కొద్దిరోజుల పాటు కేవలం ఇంటికే పరిమితం అయిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇప్పుడు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారట. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఎయిర్ పోర్టులో వారిని కలుస్తున్నారని తెలుగు తమ్ముళ్లలో టాక్ విన్పిస్తోంది. త్వరలోనే తనపై విధించిన బహిష్కరణ వేటు ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.ఈ విషయంలో పార్టీ అధిష్టానంలో మాత్రం ఇంకా ఊగిసలాటే కనిపిస్తుందన్న వాదన విన్పిస్తోంది. ఎమ్మెల్యే ఆదిమూలంపై ఇంకా సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది. ఈ వ్యవహారం ఇలా ఉంటే సత్యవేడు టిడిపి నేతలు మాత్రం ఇదెక్కడి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారంట. పనుల కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలా, వద్దా అని తేల్చుకోలేకపోతున్నారని సమాచారం. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ను సైతం నియమించకపోవడంతో ఇక్కడ అంతా గందరగోళ వాతావరణమే కన్పిస్తోంది. ఎవరినో ఒకరిని ఇన్చార్జ్ గా అయినా వేయండి లేదా ఆదిమూలంపై సస్పెన్షన్ను ఎత్తివేయండి అంటూ సత్యవేడు తెలుగు తమ్ముళ్లు నిలదీస్తున్నారని సమాచారం.ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో బయట వ్యక్తుల అజమాయిషీ నియోజకవర్గంలో పెరిగిందని అక్కడి తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. గంగా ప్రసాద్ అనే సీనియర్ టిడిపి నేత పార్టీ తరపున నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉంటున్నారట.

# కొత్త డీజీపీ ఎవరు...

విజయవాడ, ఏప్రిల్ 10, ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాటి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# విత్తన శుద్ధి కేంద్రాల్లో తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 10- వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి, వై.వి.మురళి కృష్ణ ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఏస్.శ్రీనివాసాచార్యులు , వ్యవసాయ అధికారి జే.శివ రామకృష్ణ , సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాద రావు కలిసి మండలములో గల ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం పట్టణంలో శ్రావణ లక్ష్మి సీడ్స్, వినాయక అగ్రో ఇండస్ట్రీస్, హరినాథ్ క్రాప్ జనిసిస్, భవ్య సీడ్స్, బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్, శ్రీ వెంకటేశ్వర సీడ్స్, శ్రీ శ్రీ భారతీ సీడ్స్, న్యూ వెంకటేశ్వర సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేవలము వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, అలాగే విత్తన శుద్ధి చేసే ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణా మండలి నుండి అనుమతులు పొంది వుండాలని సూచించారు . కార్యక్రమము లో బాగంగా శ్రావణ లక్ష్మి సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రం లో 11 లాట్ లలో, హరినాథ్ క్రాప్ జనిసిస్ లో-06, భవ్య సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రంలో 8 , బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్ లో-08 , శ్రీ వెంకటేశ్వర సీడ్స్ లో 12, శ్రీ శ్రీ భారతీ సీడ్స్ నందు 14 లాట్లలో హెచ్ టీ కాటన్ (హెర్బిసైడ్ టోలరెంట్) స్ట్రిప్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో హెచ్ టి నెగెటివ్ వచ్చిందన్నారు . ప్రతి ఒక్క విత్తన శుద్ధి కేంద్రం యొక్క యజమాని విత్తన శద్ధి కేంద్రానికి సంబంధించిన అన్ని రిజిస్టర్లు నిర్వహించాలని తెలియచేసారు. తదుపరి విత్తన రిటైల్ దుఖానాల నందు తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించి ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే వారిపై విత్తన చట్టము 1966 మరియు విత్తన నియంత్రణ క్రమము 1983 ప్రకారము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కొరవడిన పర్యవేక్షణ--మూసుకుపోతున్న రహదారి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 10- గాంధీ చౌక్ కూరగాయల మార్కెట్ లో మున్సిపల్ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం వల్ల కూరగాయల వినియోగదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయల మార్కెట్లో ఉన్న మున్సిపాల్టీకి సంబంధించిన రూములు వేలాలు వాయిదా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు షాపు ముందు రహదారి మీదే రిటైల్ వ్యాపారాలకు తెరదీశారు. దీని వల్ల కూరగాయలకోసం మార్కెట్ కు వచ్చిన వారు రహదారి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే విక్రయాలపై తూనికల కొలతల శాఖ అధికా రులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సి ఉండగా నెలల తరబడి చేయడంలేదు. దీన్ని అవకాశంగా తీసుకుంటున్న వ్యాపారస్తులు ఇష్టాను సారంగా తూకాలు వేస్తున్నారని తూకం లో చాలా తేడాలు వస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు . గతంలో క్రమం తప్పకుండా ఆక స్మిక దాడులు నిర్వహించినప్పుడు చాలా వరకు కట్టడి అయ్యాయి. ఇటీ వల కాలంలో మార్కెట్ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులపై విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నేటి నుంచి విరుపాపురం బలగోటి బసవేశ్వర స్వామి ఉత్సవాలు..

ఆలూరు నియోజకవర్గ పరిధిలోని హాలహర్వి మండలం విరుపాపురం గ్రామంలో ఆధ్యాత్మికంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ బలగోటి బసవేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆలయ అర్చకులు ముదుకయ్య స్వామి, మల్లయ్య స్వామి తెలిపారు నిన్నా సాధారణ పూజలు నేడు11న ప్రబొత్సవం 12న రథోత్సవం.. 13న లంక దహనం 14న పల్లెకోత్సవం నందికోలు సేవ మహా మంగళహారతి కార్యక్రమాలతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమాని తిలకించేందుకు వచ్చే భక్తాదులకు అన్ని సౌకర్యాలు కల్పించామని అన్న వితరణ త్రాగునీరు సౌకర్యాలు కల్పించామని ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు తెలిపారు..



# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 10- ప్రతి హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. గత రెండు రోజులనుండి బనగానపల్లె పట్టణం లోని కస్తూర్బా బాలికల ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశాలలోని వంటశాలను తనిఖీ చేసి, మెనూ ను పరిశీలించారు. మరియు ఎస్సీ బాలికల వసతి గృహం, బి.సి బాలికల వసతి గృహాలను తనిఖీ చేసి కూరగాయులు, బియ్యం, కంది పప్పు తదితర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అలాగే హాస్టల్ లో జరుగుతున్న ఆభివృద్ధి పనులు, మరమత్తు పనులను పరిశీలించారు. మరియు నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లోని మోడల్ స్కూల్ ను తనిఖీ చేసి భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి నియమ నిభందనల ప్రకారం విధ్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అంధించాలని సంబందిత ప్రిన్సిపాల్ కు సూచించారు . అదే విధంగా నంద్యాల పట్టణంలోని దేవనగర్ లో వున్న ఎస్సీ హాస్టల్ -1 ను సందర్శించి తనిఖీ చేసి భోజన నాణ్యత మరియు మెనూను సక్రమంగా పాటిస్తున్నారా అని హాస్టల్ నందలి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బనగానపల్లె నియోజకవర్గం మరియు నంద్యాల పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలను తనిఖీ చేసి కూరగాయలు, బియ్యం, కంది పప్పు తదితర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో మెనూ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా 9490551117 అనే నెంబరుకు వాట్సాప్ చేసి సమాచారం అందజేయాలని సూచించారు . నాణ్యమైన భోజనం అందించి మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సంబంధిత అధికారులను కోరారు . ఆయన వెంట సివిల్ సప్లై అధికారులు, ఇన్‌ఛార్జ్ డీ ఎస్ ఓబి. రాజు, ఎ ఎస్ ఓజె. రవి బాబు, ఉప-తహశీల్దార్ కె.యల్.వి.ప్రసాద్ రావు మరియు లీగల్ మెట్రోలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశి పుష్పగుచ్చం అందించారు

# శ్రీ సుంకులమ్మ దేవాలయం హుండీ లెక్కింపు

## గతంలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశాం ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 10-నంద్యాల సుంకులమ్మ వీధిలో ఉన్న శ్రీ సుంకులా పరమేశ్వరీ దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. దేవాలయం కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ హుండీ తెరిచి లెక్కింపు ప్రారంభించారు. హుండీ ఆదాయం ఒక లక్ష తొంబై రెండు వేల మూడు వందల ఎభై రూపాయల వచ్చిందన్నారు , దేవస్థానం బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని, ప్రత్యేక పూజలు, శ్రీరామనవమి, శివరాత్రి కళ్యాణోత్సవాలు నిర్వహించే నిమిత్తం ఆలయం పక్కన ప్రత్యేక మండపం తో హాలు నిర్మించామని, నూతన ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన, ఆలయం పైన నూతన రాతి విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా నంద్యాల పట్టణ సుంకు లమ్మ భక్తుల సహాయ సహకారాలతో మరిన్ని ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమం కార్యదర్శి చిమ్మా నాగన్న పర్యవేక్షణలో జరగగా, సంయుక్త కార్యదర్శి బైగ్గారి మురళి, సహ కోశాధికారి బి.వి.ఎన్.ప్రసాద్, సభ్యులు పొన్న పాటి పుల్లయ్య ,బైగ్గారి సురేష్, ఓజా ప్రసాద్, బైగ్గారి మనోజ్, బైగ్గారి కళ్యాణ్, ఓజా గురు స్వామి, పాయకట్టు హేమంత్, కాసర్ల సురేంద్ర, పొన్నపాటి మధు, ఓజా శేషు, పరమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 10-రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పట్టణ వాసులకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత వాసులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాల కింద ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ లు డిమాండ్ చేశారు.గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు వి. ఏసు రత్నం లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు పట్టణ గ్రామీణ ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఏడాది అవుతున్న ఇంతవరకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదన్నారు. 2014- 2019 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా టిట్కో ఇళ్లను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టించడం జరిగిందన్నారు, 70 శాతం 100 శాతం పూర్తయిన ఇల్లు ఉన్నాయని, కొంతమంది లబ్ధిదారులు ఇళ్లలో చేరడం జరిగిందని, ఇంకా చాలా మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను కేటాయినచ్చలేదన్నారు. లబ్ధిదారులకు మాత్రం బ్యాంకుల నుండి అప్పులు కట్టాలని నోటీసులు పంపిస్తున్నారన్నారు. నంద్యాల పట్టణంలోని ఎస్ ఆర్ బి సి, వైయస్సార్ నగర్ లో కట్టించిన టిడ్కో ఇళ్లలో ఇప్పటికే కొంతమంది నివాసం ఉంటున్నారన్నారు. అయినా నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేక అసలు అల్లాడిపోతున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే జగనన్న కాలనీలకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఇలా నిర్మాణాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇంటి పన్ను పెంచిన పెంచితే గగ్గోలు పెట్టిన తెలుగుదేశం ప్రభుత్వం , మేము అధికారం లోకి వస్తే పెంచిన ఇంటి పన్నులను సమీక్షిస్తమాన్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ప్రజల పైన భారలు మోపుతున్నాడని ఇంటి పన్నులు పెంచనని చెప్పుతూనే ప్రజల పైన 15 శాతం ఇంటి పనులు పెంచారని విమర్శించారు. ఆస్తుల విలువ ఆధారంగా కాకుండా అద్దెల ప్రాతిపదికన ఇంటి పనులు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైకుంఠం మల్లికార్జున జన్మదిన వేడుకల్లో.. బుసినే వెంకటేష్..

ఆలూరు మండల కేంద్రంలోని తన స్వగృహంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులగా పాల్గొనారు. ఈ సందర్భంగా బుసినే వెంకటేశ్వర్లు వైకుంఠం మల్లికార్జున ను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే గిరి, రాజు మండల పార్టీ నాయకులు మండల పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# మెగా జాబ్ మేళాలో 14 కంపెనీలు

## రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 10- నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకా శాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వపిాస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పిఎస్ సి అండ్ కెవిఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ జి రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎనఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో 14 పేరెన్నిక కంపెనీలో పాల్గొని దాదాపు 589 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నా రు. చదువుకున్న నిరుద్యోగ యువత నిరుత్సాహపడకుండా ప్రతినెల జాబ్ మేళాను నిర్వహిస్తామని ఆసక్తిగల నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణను పెంపొందించుకోవాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఆసక్తికర రంగాలలో నైపుణ్యం గల శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పోటీ పరీక్షలు ఎలా ఉన్నాయనేది విశ్లేషించుకుని డిమాండ్ ను అనుసరించి అనునిత్యం నైపుణ్యతను పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి నుండి పీజీ వరకు 1500 మంది పాల్గొంటున్నారని అభ్యర్థుల సామర్థ్యాన్ని బట్టి సంబంధిత కంపెనీలు ఎంపిక చేసుకుంటాయన్నారు. మెగా జాబ్ మేళాలో అరబిందో ఫార్మసీ, అపోలో ఫార్మసీ,అమెజాన్, ఆల్ డిక్సన్ టెక్నాలజీస్, రేస్ డైరెక్ట్ సర్వీసెస్, నవత ట్రాన్స్పోర్ట్, పేటీఎం, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూజన్ మైక్రోఫైనాన్స్, మాళవిక డెవలపర్స్, ఫాక్స్ కాన్, ఈ ప్యాక్ టెక్నాలజీస్, ఫ్యూచర్ ప్రాపర్టీ సొల్యూషన్స్ కంపెనీ యాజమాన్యాలతో పాటు డిఎస్డిఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సోమశివారెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జెకెసి కోఆర్డినేటర్ పార్వతి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190